సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 22 | జూలై | 2024 | పేజీలు : 8



## శాకంబరి అలంకరణములో దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

5000 కిలోల కూరగాయలు, పండ్లతో శాకంబరిగా అమ్మవారి అలంకరణ



8 లో



# జనజీవనం అస్తవ్యస్తం

- జగదిగ్బంధంలో చిక్కుకున్న గ్రామాలు
- పలు గ్రామాలకు రాకపోకల నిలిపివేత
- అప్రమత్తంగా వ్యవహరిస్తున్న పోలీస్ రెవెన్యూ అధికారులు
- అత్యవసరమైతేనే ప్రజలు బయటికి రావాలని హెచ్చరికలు

ములుగు, హనుమకొండ , సూర్యప్రతినిధి జులై 21 (మేజర్ న్యూస్) : గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ములుగు జిల్లా వ్యాప్తంగా జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. జిల్లా వ్యాప్తంగా పదుల సంఖ్యలో నివాస గృహాల గోడలు కూలిపోయాయి. వృద్దులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు ఈ వర్షాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా చిన్న చిన్న కుంటలు, వాగులు పొంగిపొర్లాయి. భూపాలపట్నం చతిస్గడ్ వెళ్లే వాహనదారులు వయా గూడెపాడు భూపాలపల్లి మీదుగా వెళ్లాలని జిల్లా ఎస్పీ శబరిష్ సూచించారు పేరూరు మండలం టేకులగూడెం వద్ద జాతీయ రహదారి 163 వరద నీరు ముంచెత్తింది దీంతో జాతీయ రహదారిపై వెళ్లే వాహనాలను దారి మళ్ళించాల్సి వస్తుంది. ములుగు మండలంలోని రాళ్లవాగు బ్రిడ్జి తెగిపోవడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోగా ఘనపూర్ వెళ్లే ప్రజలు వెంకటాపురం మీదుగా ప్రయాణిస్తున్నారు. బొగ్గుల మిగతా 2లో..

## గులాబీ రంగు పురుగు నియంత్రణకు అద్భుత ఔషధం నాట్ మెట్



2 లో



2 లో

## జాకారం, గట్టమ్మ మధ్యలో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన సీతక్క

లోతట్టు ప్రాంత ప్రజల కోసం ప్రత్యేక శిబిరాలు

## పోలీస్ స్టేషన్ పైనే పోలీసుల విందులు...?

- పోలీస్ బాస్ తనిఖీలో బయటపడ్డ ఖాళీ చేసిన మద్యం సీసాలు, బాటిళ్ల బాక్సులు
- ఆగ్రహానికి గురైన వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా
- పోలీసులపై విచారణ జరిపి కొరడా ఝులిపిస్తారా...!
- చెన్నారావుపేట మండలంలో జోరందుకున్న చర్చ



8 లో

# జనజీవనం అస్తవ్యస్తం

మొదటి పేజీ తరువాయి..

వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిపివేసి తాత్కాలికంగా పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. మొరంచవాగు ఉదృతంగా ప్రవహిస్తూ ఉండడంతో గుర్రంపేట రోడ్డు తగ్గిపోయింది. దీంతో వెలుతుర్లపల్లి నుండి అప్పయ్యపల్లి సీతారాంపురం కొండాపూర్ వెళ్లే ప్రజలు వెలుతుర్లపల్లి జంక్షన్ మీదుగా ప్రయాణించాల్సి వస్తుంది. లింగాపూర్ వెళ్లే ప్రజలు జవహర్ నగర్ వెళ్లాలంటే వెంకటాపూర్ మీదుగా చేరుకోవాల్సి వస్తుంది. తాడువాయి మండల పరిధిలోని ఏలుబాక రోడ్డు వరద ఉధృతంగా ప్రవహిస్తున్న






నార్లాపూర్ మీదుగా స్థానిక గ్రామస్తులు ఎలుబాక వెళ్తున్నారు. కొత్తూరు లో లెవెల్ వంతెన మీదుగా వరద ప్రవాహం ఉదృతంగా ప్రవహిస్తుంది. జిల్లా వ్యాప్తంగా అన్ని వాగులు పొంగిపొర్లుతున్నడంతో ప్రజలు ఇళ్ల నుండి బయటికి రాలేకపోతున్నారు. ఆదివారం సైతం ఉదయం నుండి రాత్రి వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తూనే ఉంది. గోవిందరావుపేట మండలం లోని అమృతండా కర్లపల్లి, లక్ష్మీపురం, ప్రాజెక్టునగర్ పలు గిరిజన గ్రామాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. కాగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో తప్ప బయటకు రావద్దని ములుగు డిఎస్పి నలువాల రవీందర్ ప్రజలకు సూచించారు.



## జాకారం, గట్టమ్మ మధ్యలో జరుగుతున్న బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి జూలై 21 (మేజర్ న్యూస్): ములుగు మండలంలోని జాకారం గట్టమ్మ దేవాలయం మధ్యలో నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను, అక్కడి వరద ఉధృతిని మంత్రి సీతక్క ఆదివారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గత 3 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జాతీయ రహదారి పై నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలకు రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ములుగు జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ఉన్నందున ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు ఎవ్వరూ రావద్దని, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి ఎవ్వరూ కూడా చాపల వేటకు వెళ్లవద్దని జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్ష ప్రాంతాలకు తరలించి విధంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సీతక్క సూచించారు.




## గులాబీ రంగు పురుగు నియంత్రణకు అద్భుత ఔషధం నాట్ మెట్



వరంగల్ ప్రతినిధి మేజర్ న్యూస్ సూర్య జూలై (21 )ఉమ్మడి వరంగల్ జిల్లా హోటల్ గ్రాండ్ గాయత్రి లో జరిగిన నాట్కో ఫార్మాసిటికల్ కంపెనీ కి చెందిన నాట్ మేట్ నూతన ఉత్పాదకతను ఆవిష్కరించడం జరిగింది ,ఉమ్మడి వరంగల్ జిల్లా లోని పత్తి పండించే రైతు సోదరులకు గులాబీ రంగు సమస్యాత్మకంగా మారిన తరుణంలో ఈ నాట్కో కంపెనీ వారి నూతన ఉత్పాదన సేమియో కెమికల్స్ ఆధారిత వినూత్న పరిజ్ఞానంతో అందిస్తున్న నాట్ మెట్ పత్తి పంటలో రైతులు ఎదుర్కొంటున్న గులాబీ రంగు పురుగు నియంత్రణకు గాను నేటిమేట్ అని పేస్టు ఎకరానికి 125 గ్రాముల నాట్కో కంపెనీ వారు రైతులకు మూడు దఫాలుగా పేస్టు పెట్టడం వలన రైతులు అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందని ఉందని కంపెనీ ప్రతినిధి ఏజీఎం రామ్మోహన్ రావు పత్తి పండించే రైతులకు ఇది సువర్ణ అవకాశం పత్తి పండించే ప్రతి రైతు ఈ యొక్క నాటిమేట్ పేస్టు ఎంత ముఖ్యమైన అవసరము తెలియపరచడం జరిగింది, రైతులందరూ ఈ యొక్క నాట్కో కంపెనీ వారి నాట్ మెట్ వాడి అధిక దిగులు పొంది రైతు కుటుంబం సంతోషంగా ఉండి దేశానికే వెన్నుముకల రైతు ఉండాలని తెలియపరిచారు ,ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ నాగేంద్ర ఏజెన్సీస్ గాయపు వీలందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ఈ నాటుమెట్ రూపంలో వచ్చిన ఈ సువర్ణ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా అధిక దిగుబడులు పొంది రైతులు సంతోషంగా ఉండాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పలు సీడ్స్ కంపెనీలకు చెందిన ఆఫీసర్లు, డీలర్స్, కంపెనీ ప్రతినిధులు అయినటువంటి ఆర్ బి ఎం రోల్ల శ్రీధర్ ,ఏ ఎం ఎం సోమ సుధీర్, టిబిఎం రంజిత్, పిడిఈ రామకోటి, తోపాటు తదితర పురుగుమందుల డీలర్లు పాల్గొన్నారు,

## అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి



వరంగల్ టౌన్, జూలై 20 , మేజర్ న్యూస్: అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని వరంగల్ మేయర్ గుండు సుధారాణి ఆదేశించారు. ఆదివారం కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకేడే తో కలిసి వరంగల్ నగరంలోని భద్రకాళి బండ్ ప్రాంతాల్లో వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించి ఇరిగేషన్, బల్దియా శానిటేషన్, ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వారి వెంట సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**9052308621నెంబర్ కు కాల్ చేసి సమాచారం పొందవచ్చు**

**వర్షాల వల్ల ఎటువంటి నష్టం జరగకుండా ముందస్తు చర్య తీసుకుంటాం**

**చెరువు కట్టలు తెగకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాం**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా ప్రతినిధి, జూలై 21, మేజర్ న్యూస్: జిల్లాలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు. జిల్లాలో అధిక వర్షపాతం నమోదు కాకపోయినా ముందస్తుగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 9052308621 ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున , వరదల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని చెరువు కట్టలు, కుంటలు తెగిపోకుంట అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు .ఇప్పటికే నిండిన చెరువులపై నీటిపారుదల, రెవెన్యూ శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. వరదలతో వాగులు, వంకలు పొర్లుతుండడం, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం వంటివి ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలన్నారు.ఆయా ప్రాంతాలలో సిబ్బందికి విధులు కేటాయిస్తూ ప్రజలను అటువైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రతి ప్రాంతం పై అధికారులు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు వరదలు పై అవగాహన కల్పించాలన్నారు. అవసరమైన చోట హెచ్చరికలు జారీ చేయాలన్నారు. వాతావరణ శాఖ అధికారులు జారీ చేసే హెచ్చరికలను పాటిస్తూ ఎప్పటికప్పుడు అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాల కారణంగా కూలిపోయే అవకాశం ఉన్న శిథిలావస్థకు చేరిన ఇండ్ల ను గుర్తించి వాటిని ఖాళీ చేసే విధంగా హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున అవసరమైన పరిసరాల పరిశుభ్రత శానిటేషన్ సమస్యలు తలెత్తకుండా , తాగునీరు కలుషితం కాకుండా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# ఊర చెరువుకు పూర్తిస్థాయి నీటిమట్టం



## మరమ్మతుల నేపథ్యంలో ఎలాంటి సమస్య లేదు

### ఐబీ ఈ ఈ వెంకటేశ్వర్లు

### మత్తడి పోస్తున్న చెరువు పరిశీలన

గణపురం జులై 21 మేజర్ న్యూస్ సూర్య: భారీ వర్షాలు నేపథ్యంలో ఊర చెరువు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొని మత్తడిపోస్తున్నట్లు ఐబి ఈ ఈ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఐబీ అధికారులతో కలిసి ఈ ఈవెంకటేశ్వర్లు ఊర చెరువును పరిశీలించారు. గత సంవత్సరం భారీ వర్షాల సందర్భంగా సరస్సుకు పలుచోట్ల గండ్లు పడగా ఈ వ్యవసాయ సీజన్ లోనే సుమారు రెండు కోట్లతో కట్ట కు గండ్లు పోయడంతోపాటు మత్తడికి మరమ్మతులు చేశారు.

గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చెరువు పరిస్థితిని అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ ఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్వరితగతిన మరమ్మతులు పూర్తి చేసినప్పటికీ సరస్సు భద్రతకు ఎలాంటి ముప్పు లేదని ప్రస్తుతం సరస్సు ఉదృతంగా మత్తడి పోస్తుంధని తెలిపారు.ఈ వ్యవసాయ సీజన్ లో సరస్సు ఆయకట్టు పూర్తిస్థాయిలో సాగవుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట ఐబి డి ఈ ఈ బసవ ప్రసాద్ గౌడ్ ఏఈఈలు మహేందర్ రామారావు తదితరులున్నారు.



## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### గణప సముద్రం సరస్సు పరిశీలన



గణపురం జులై 21 మేజర్ న్యూస్ సూర్య: భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. ఆదివారం ఆయన భారీ వర్షాల నేపథ్యంలో గణప సముద్రం సరస్సు నీటిమట్టాన్ని పరిశీలించారు. సరస్సు నీటిమట్టం సామర్థ్యాన్ని ఐబి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత నీటిమట్టం 18 అడుగులు ఉన్నట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. మండలంలో భారీ వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా చూడాలని అధికారులకు ఆదేశాలీచ్చారు. ఆయన వెంట ఐబి ఈఈ వెంకటేశ్వర్లు డిఈఈ బసవ ప్రసాద్ గౌడ్ ఎంపీడీవో ఎల్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి విజేందర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగాప్రశాంత్ జన్మదిన వేడుకలు



నెల్లికుదురు జులై 21 మేజర్ న్యూస్ (సూర్య)మాల మహానాడు ఆధ్వర్యంలోఆదివారంమాల మహానాడు మండల అధ్యక్షులుకారం ప్రశాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగామాల మహానాడు జాతీయ కార్యదర్శియశోద భాస్కర్ హాజరై ప్రశాంత్ తో కలిసి కేక్ కట్ చేసిశుభాకాంక్షలు తెలిపారు. బొటిమంచి భిక్షపతి,మయ్య వెంకన్న,పత్తి దర్గయ్య,గార సాయిలు,బచ్చు సత్తయ్య,గార రామచంద్రు,బాణాల సంజీవ,మయ్య రాంబాబు,గార సమ్మయ్య,బూర్గుల యకయ్య, బేతమల్ల వెంకటయ్య,కటమల్ల వెంకన్న,గార అనిల్,గార శ్రీను,మయ్య సందీప్,బింగి యాదగిరి,గార పవన్ గార అమీన్,ఇర్రి కృష్ణ,గార ఐలయ్య తదితరులు వున్నారు

## సంక్షేమ పథకాలు కాంగ్రెస్తోనే సాధ్యం

### గ్రామ శాఖ అధ్యక్షులు బండపెల్లికృష్ణ



నెల్లికుదురుజులై 21 మేజర్ న్యూస్ (సూర్య): అసెంబ్లీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోకాంగ్రెస్ పార్టీ ఇచ్చినహామీ రైతులకు రుణమాఫీ చేస్తామనిఇచ్చినమాటకాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుం దని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండపెల్లి కృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని రావిరాల గ్రామంలోసూర్య ప్రతినిధితోఆయన మాట్లాడుతూఈ మేరకు మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీ చేసి రైతుల కళ్ళలో ఆనందాలు చూస్తున్నామన్నారు.రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని 2022 మే 6వతారీఖునవరంగల్ వేదికగా డిక్లరేషన్ ద్వారా రాహుల్ గాంధీ మాటఇచ్చారని.పార్టీకి నష్టమని తెలిసి కూడా ఆనాడు ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్నిఏ విధంగానైతే ఇచ్చారోఅదే తరహాలో ఆరుగ్యారెంటీలుఅమలు చేస్తుందని అన్నారు.రుణమాఫీ వల్ల రాష్ట్రం మీదఆర్థిక భారంపడుతుం దని తెలిసినప్పటికీ రైతుల కళ్ళలో ఆనందం చూడడం కోసం కాంగ్రెస్ పార్టీసాహసోపేతమైన నిర్ణయంతీసుకున్నారని అన్నారు.



## మాజీ సర్పంచ్ రమేష్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

పరకాల రూరల్ జూలై 21 మేజర్ న్యూస్: నడికూడ మండలం కౌకొండ గ్రామ మాజీ సర్పంచ్ మేకల రమేష్ వారి సతీమణి మేకల రజిత ఇటీవల మృతిచెందడం జరిగింది.ఆదివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేడిపల్లి శోభన్ బాబు.బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురుశెట్టి చంద్రమౌళి.ప్రధాన కార్యదర్శి గణపతి రెడ్డి .కౌకొండ గ్రామ మాజీ ఎంపీటీసీ మేకల సతీష్. సీనియర్ నాయకులు భీముడి నాగిరెడ్డి గ్రామ మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కాంగ్రెస్ యూత్ నాయకుడు మంద నరేష్



చెన్నారావుపేట జూలై 21 (సూర్య మేజర్ న్యూస్): గత రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ యూత్ నాయకుడు మంద నరేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వాతావరణ శాఖ వారు ఇంకా రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పడంతో ప్రజలు బయటికి వెళ్లకుండా ఇళ్లలోనే ఉండాలన్నారు. వాగులు, వంకలు, కరెంటు స్తంభాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తపడాలని సూచించారు. అదేవిధంగా వర్షాల కారణంగా నీరు నిల్వ ఉండడంతో అధికంగా దోమలు, ఈగలు వచ్చే ప్రమాదం ఉందని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఒకటి రెండు రోజులకు మించి జ్వరం వచ్చినట్లయితే ఆస్పత్రికి వెళ్లి వైద్యులచే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకే ప్రమాదం కలుగుతుందని ఖచ్చితమైన జాగ్రత్తలు పాటిస్తూ తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆయన కోరారు.

## ఎస్ఐని మర్యాదపూర్వకంగా కలిసిన మాల మహానాడు జాతీయ నాయకులు




నెల్లికుదురు,జులై,21,మేజర్ న్యూస్ (సూర్య)నూతనంగా ఎస్సై బాధ్యతలు చేపట్టిన ఎస్సై సిహెచ్ రమేష్ బాబు నుఆదివారంమాల మహానాడు జాతీయ కార్యదర్శి యశోద భాస్కర్ స్థానిక పోలీస్ స్టేషన్లోమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగాపుష్పగుచ్చ అందించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూమండలంలో శాంతి భద్రతలచట్ట వ్యతిరేకత కార్యక్రమాలనునిలువరించడంలో తమ పాత్ర పోషించాలనికోరినట్లు తెలిపారు.వీరితోపాటుమాల మహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్,అద్దంకి యువసేన మండల అధ్యక్షులు బాణాల సంజీవ,ప్రభాకర్ ఉన్నారు.



# ఉప్పరపల్లిలో ఇళ్లలోకి చేరిన వరద నీటిని తొలగించిన అధికారులు



చెన్నారావుపేట జూలై 21 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఇళ్లలోకి చేరిన వరద నీటిని చెన్నారావుపేట ఎంపీడీవో దయాకర్, పంచాయతీ కార్యదర్శి షకిల్ అహ్మద్ గ్రామపంచాయతీ సిబ్బందితో తొలగించారు. ఇటీవల గ్రామంలో నూతనంగా వేసిన సిసి రోడ్డు కారణంగా రోడ్డు పక్కన ఉన్న సైడ్ కాలువలు మట్టితో పూర్తిగా నిండిపోవడంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వరద నీళ్లు బయటికి వెళ్లలేక మొత్తం ఇళ్లలోకి చేరాయి.గ్రామ మాజీ సర్పంచ్ చింతకింది అశోక్, కలామ్స్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మహమ్మద్ బాషుమియా, పరికి మధుకర్, పోగుల అశోక్, ఊడుగుల రాజు, కుక్కల రాజు, సతీష్, గుల్లపల్లి మధు, బోయిని రాజు, గుడిగంటి అనిల్, ఈరమల్ల రాజు, సమ్మెట కృష్ణలు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎంపీడీవో దయాకర్ వెంటనే స్పందించి గ్రామపంచాయతీ సిబ్బందితో సైడు కాలువలను శుభ్రం చేయించారు. అంతేకాక ఇళ్లలో నిలిచిన వరద నీరు బయటకు వెళ్లే విధంగా రోడ్డు కాంట్రాక్టర్ కు సంబంధించిన జెసిబి సహాయంతో తగిన చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ కారోబార్ గర్నెపెల్లి రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది అనుమాండ్ల ఉపేందర్, నమిండ్ల బాబు, బరుపట్ల రాజు, పులి రాజేందర్, స్వరూప, సారయ్య, పూల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదానికి గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ రమేష్



పరకాల రూరల్ జూలై 21 మేజర్ న్యూస్: పరకాల నడి కూడ మండల ప్ర జలకు పరకాల ఎస్సై రమేష్ ముఖ్య గమనిక తెలియజేశారు. భారీ వర్షాలు కురుస్తున్న నేప థ్యంలో విద్యుత్ ప్రమా దానికి గురికాకుండా పర కాల మరియు నడికుడ రెండు మండలాల గ్రా మాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని తడిసిన కరెంటు స్తంభాలను ముట్టుకో రాదు అని విద్యుత్ వైర్లకు తాకి ఉన్న చెట్లను ముట్టుకోరాదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలలో క్లాస్ రూమ్ లో ఉన్న స్విచ్ బోర్డులను విద్యార్థులు తడిచేతులతో ముట్టుకో రాదు అని ఉతికిన బట్టలు ఇనుప తీగలపై వేయకూడదు గాలి దుమారం వర్షం వల్ల తెగిన విద్యుత్ వైర్లను చేతులతో ముట్టుకోరాదని తెలిపారు. ఇంటిలోకి వచ్చే సర్వీస్ వైరు ఏమైనా డ్యామేజ్ అయినచో సంబంధిత విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లాలి అని ఎస్సై రమేష్ తెలిపారు.

## బండి సాంబయ్యకు నివాళులు అర్పించిన శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, చల్లా




పరకాల, జూలై 20, మేజర్ న్యూస్: పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు బండి సారంగపాణి తండ్రి బండి సాంబయ్య ముదిరాజ్ ప్రథమ వర్థంతి సందర్భంగా ఆదివారం శాసన మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, పరకాల మాజీ చైర్మన్ చల్లా ధర్మారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

**ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం**
**లెక్కచేయకుండా బాబా ఆలయానికి తరలివచ్చిన భక్తులు**
**భక్తులతో కిటకిటలాడిన సాయి ఆలయం**
**బాబా నామస్మరణతో మారుమ్రోగిన దేవాలయం**



పరకాల, జూలై 20, మేజర్ న్యూస్: పరకాల పట్టణంలోని సాయిబాబా దేవాలయంలో ఆదివారం గురు పూర్ణమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ



ప్రధాన అర్చకులు కాటూరి రామకృష్ణ మాచారుల ఆధ్వర్యం లో బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజాము నుండే సాయి భక్తులు ఆలయానికి తరలివ చ్చారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచే యకుండా ఉదయం నుంచి భక్తులు బారులు తీరి బాబాను దర్శనం చేసుకున్నారు. బాబాకు అభిషేకాలు, అర్చ నల తో పాటు భక్తుల దర్శనంతో సందడిగా మారింది. భక్తు లు హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అభిషేకం, అలంక రణ, ధూ పం, పూజలతో బాబాను దర్శించుకుని స్మరించు కున్నా రు. కార్యక్రమంలో గందే రవి, భూపతి అశోక్ పాల్గొన్నారు.

# ఘనంగా సాంబశివరెడ్డి జన్మదిన వేడుకలు

**వృద్ధాశ్రమంలో అన్నదానం చేసిన అభిమానులు**



మంగపేట, జులై 21, సూర్య(మేజర్ న్యూస్):జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఆయన స్వగ్రామం మంగపేట మండలం అకినేపల్లి మల్లారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం సాంబశివ రెడ్డి మొక్కలు నాటి, తన ప్రతి పుట్టినరోజున మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నట్టు తెలిపారు. వికాస్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రంలో గల కస్తూర్బా మహిళా మండలి వృద్ధ ఆశ్రమంలో సాంబశివరెడ్డి మిత్ర బృందం అభిమానులు కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో కస్తూర్బా మహిళా మండలి చైర్మన్ కొమరగిరి సామ్రాజ్యం, వికాస్ అగ్రి ఫౌండేషన్ ప్రతినిధులు నరేష్, ప్రసాద్, తిరుపతిరావు, ధరణి, శేషు తదితరులు పాల్గొన్నారు.



# దామెర చెరువు మత్తడి కాలువ ముంపు ప్రాంతాన్ని సందర్శించిన చైర్పర్సన్



పరకాల , జులై 21, మేజర్ న్యూస్ : పరకాల దామెర చెరువు మత్తడి కాలువ ముంపు ప్రాంతాన్ని పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ పాలకవర్గ సభ్యులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల వల్ల కరెంటు స్తంభాలను తాక రాదని, డ్రైనేజీలు నిండుగా ఉంటాయి కనుక చిన్నపిల్లలను డ్రైనేజీల దగ్గరికి రాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, కౌన్సిలర్లు బెజ్జంకి పూర్ణ చారి, మడికొండ సంపత్, ఒంటేరు సారయ్య, శనిగరపు రజిని నవీన్, నల్లెల జ్యోతి అనిల్, అడప రామన్న, పసుల లావణ్య రమేష్, అంజగిరి జయమ్మ హరి ప్రసాద్, బండి రాణి సదానందం, ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్



పరకాల, జూలై 20, మేజర్ న్యూస్: పరకాల మున్సిపల్ పరిధిలోని శ్రీ మహంకాళి అమ్మవారిని ఆదివారం పరకాల మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనాల పండుగ జాతరను పురస్కరించుకొని అమ్మవారి దర్శించుకున్న చైర్పర్సన్ సోదా అనిత రామకృష్ణ మాట్లాడుతూ మహంకాళి అమ్మ వారు ఆశీస్సులు పరకాల ప్రజలపై ఉండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఒకరి పట్ల ఒకరు ప్రేమ ఆప్యాయత చూపుతూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఒంటేరు సారయ్య, నల్లెల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం గౌడ్, ఏకు రాజు, ఆలయ అర్చకులు మోరే సదానందం, ఆలయ కమిటీ అధ్యక్షులు మోరే రవి, శంకర్ ,వేణు, మధు సాంబయ్య ,రాజేందర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతన్నకు ఆసరాగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం

### ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్



తాడ్వాయి జులై 21మేజర్ న్యూస్ సూర్య: ఆరుగాలం కష్టపడి పండించే రైతన్నకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆసరాగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రమేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం ఎంతో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే గత ప్రభుత్వం 10 సంవత్సరాల తన పాలనలో చేసిన రుణమాఫీ మిత్తిలకు మాత్రమే సరిపోయింది గత ప్రభుత్వం తన పదేండ్ల పాలనలో 8 లక్షల కోట్ల అప్పుచేసింది దానికి ప్రతినెల రాష్ట్ర ప్రభుత్వం 5000 కోట్ల మిత్తి కడుతున్నదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు మాసాలు ఎన్నికల కోడ్ అయినప్పటికీ అంకితభావంతో వరంగల్లో జరిగినటువంటి రైతు డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన విధంగా రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నది దేశానికి అన్నం పెట్టిన రైతన్నకు అండగా నిలిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కెసిఆర్ కుటుంబం విమర్శలు చేయడం శోచనీయం దేశ చరిత్రలోనే ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే సాధ్యం కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీదె వ్యవసాయానికి పూర్వ భావం తీసుకురావడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి తపన అని అందులో భాగంగా 2 లక్షల రుణమాఫీని చేయడంతొ రైతులందరూ ఆనందంతో సంబరాలు చేసుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పాక సాంబయ్య, ములుగు జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పోలబోయిన సృజన, మండల సీనియర్ నాయకులు అలెటి జయపాల్ రెడ్డి,యువజన నాయకులు బొల్లు నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు చెట్లే జీవనాదారం

### శంతన్ రామరాజు
### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి



మహబూబాబాద్ టౌన్, జులై 21, మేజర్ న్యూస్ (సూర్య): మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం అని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. ఆదివారం నాడు స్థానిక సబ్ జైలులో వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జైలర్ మల్లెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వనమహోత్సవంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శంతన్ రామరాజు మాట్లాడుతూ మానవ తప్పిదాలతో రోజురోజుకూ పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని అన్నారు. ఋతువులు తారుమార్తై ఆతివృష్టి, అనావృష్టితో వాతావరణంలో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు. సరైన సమయంలో వర్షాలు రాకపోవడం, ఎడారిలో తుఫాన్లు రావడం వంటి అసంబద్ధ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. మన అభివృద్ధి విధ్వంసంతో ఉష్ణోగ్రతలు పెరిగి మంచు పర్వతాలు కరిగిపోతున్నాయన్నారు. ఓజోన్ పొర దెబ్బతినడంతో పాటు ఎక్కడికక్కడ అడవుల నరికివేత ఈ పరిస్థితులకు ముఖ్య కారణమన్నారు. ఏదేమైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వనమహోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా జైలు లోపల, బైట పచ్చదన పరిమళంతో జైలును నందనవనంగా తీర్చిదిద్దిన జైలు సిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమంలో జైలు అధికారులు డిప్యూటీ జైలర్ పట్టేం భిక్షపతి, సదానిరంజన్, బోడ వెంకన్న, గోగుల రాజు, చీర వెంకన్న, వాలాద్రి జైపాల్, మురళి, కొండి సాయికుమార్ నేత, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం నిరంకుశత్వాన్ని నిలదీసిన దాశరథి

### -పదునైన రచనలతో ప్రజల్లో చైతన్యం
### -సాహితీరంగంలో చెరగని ముద్ర
### -నేడు దాశరథీ కృష్ణమాచార్యుల జయంతి
### జయంతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు






మహబూబాబాద్ ప్రతినిధి, జూలై 21, మేజర్ న్యూస్(సూర్య):25ఏళ్ల వయసులోనే మహాకవిగా దాశరథి కీర్తి గడించాడు. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలనే తత్వమే అతడి ఇంతవాన్ని చేసింది. నిజాం పాలకుల చేతిలో స్వేఛ్ఛా స్వాతంత్ర్యాలు కోల్పోయి జీవచ్ఛవాల్లా బ్రతుకుతున్న తెలంగాణా ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిల్చి నిజాం పాలనపై అక్షర శరాలు సంధించి ధిక్కార స్వరం వినిపించిన ఉద్యమ వైతాళికుడు దాశరథి కృష్ణమాచార్యులు. ‘ఓ నిజాం పిశాచమా.. కానరాడు.. నిన్ను బోలిన రాజు మాకెన్నడేని, నా తెలంగాణ కోటిరతనాల వీణ’ అని ఎలుగెత్తి ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు దాశరథి. నిరంకుశ రాజుల పాలన, పెత్తందార్లు, భూస్వాముల అరాచకాలపై తెలంగాణ ప్రజల కన్నీళ్ళను అగ్నిధారలుగా మలిచి.. రుద్రవీణలు మోగించి.. ప్రజల్లో చైతన్యం నింపిన ధీశాలి ధాశరథి కృష్ణమాచార్యులు. పేదరికంలో ఉన్నా ధైర్యంగా నిశ్చలంగా, నిశ్చింతగా ఉండేవాడు. పేదరికం ఒక భావన మాత్రమేనని కూడు, గూడు, గుడ్డ కొరతే దారిద్ర్యం కాదని, సమాజంలో తాను ప్రేమించే వారు, తనను ప్రేమించే వారు లేకపోవడమే నిజమైన పేదరికమంటూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఊపిరి ఉన్నంత వరకు ఆచరించి పోరాడిన వ్యక్తి దాశరథి మహాకవి.

#### దాశరథి రచనలు

రుద్రవీణ, అగ్నిధార, కవితాపుష్యకం, పునర్నవం, అమృతాభిషేకం, తిమిరంలో సమరం లాంటి సంకలనాలు, అద్భుత కావ్యాలు దాశరథి కలం నుంచి జాలువారినవి. మారుమూల గ్రామమైన చిన్నగూడూరులో జన్మించి ఎన్నో అవార్డులు, బిరుదులు అందుకుని తెలుగుభాష, తెలంగాణ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి దాశరథి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా దాశరథికి అప్పటి ప్రభుత్వం గుర్తింపు నిచ్చింది. ఆ చల్లని సముద్రగర్భం దాచిన బడబా నలమెంతో ఆ నల్లని ఆకాశంలో కానరాని భాస్కరులెందరో.. అంటూ తన రచనలతో నాటి పాల నియంతృత్వ పోకడలపై గలమెత్తి తెలంగాణ ప్రజల్లో చైతన్యం నింపిన దాశరధి చిరస్మరణీయునిగా నిలిచారు.

#### స్వగ్రామంలో స్థానికుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

22 జూలై 1925న దాశరథి వెంకటాచార్యులు-వెంకటమ్మ దంపతులకు కృష్ణమాచార్యులు జన్మించారు. రామాలయం పక్కనే వీరి నివాసస్థలం ఉండేది. బాల్యంలో విద్యాభ్యాసం కొనసాగుతున్న క్రమంలో దొరల నిరంకుశ విధానాలు, ఆగడాలను సహించని వీరి కుటుంబం గార్లకు అక్కడి నుంచి ఖమ్మం జిల్లాకు తరలివెళ్లింది. ఉస్మానియా యునివర్సిటీ నుంచి ఇంగ్లిష్ సాహిత్యంలో బీఏ పట్టా పొందారు. ఉపాధ్యాయుడిగా, పంచాయతీ ఇన్స్పెక్టర్గా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేశారు. బాల్యం నుంచే కమ్యూనిస్టు భావజాలం కలిగిన దాశరథి అదే రీతిలో సాహిత్యంపై మక్కువ పెంచుకుని సాహితీరంగంలో ఎనలేని కీర్తిని గడించారు. నిజాం పాలకుల చేతిలో హింసకు గురవుతున్న తెలంగాణ ప్రజల కష్టాలను చూసి పీడిత ప్రజల గొంతుకగా మారారు. నిజాం ప్రభువుల నిరంకుశ పాలనలో జాగీర్దారులు, పెంత్తందార్ల పోకడలపై తన అక్షరమే ‘అగ్నిధార’గా తన రచనలే పదునైన ఆయుధంగా మలిచి, రుద్రవీణలు మోగించి తెలంగాణ ప్రజల్లో చైతన్యం రగిల్చిన కలంయోధుడు దాశరథి. పీడిత ప్రజల విముక్తి కోసం నిజాం పాలకులను ఎదురించి జైలు జీవితం గడిపిన కృష్ణమాచార్యులు యావత్ తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారు.

#### మహబూబాబాద్ లో ఘనంగా జయంతి వేడుకలు

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అక్షరాన్ని ఆయుధంగా మలిచి.. నిజాం నిరంకుశ పాలనపై ధిక్కార స్వరం వినిపించిన ఆ మహనీయుని జయంతిని రేపు(సోమవారం) దాశరధి స్వగ్రామమైన చిన్నగూడూరు మండల కేంద్రంనుండి ఉదయం 9 గంటలకు మహబూబాబాద్ వరకు బైక్ ర్యాలి నిర్వహించి దాశరధి శత జయంతి ఉత్సవాల సభ ను మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ని ఎస్ వి ఫంక్షన్ హాలులో దాశరధి శత జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తక్కెళ్ల పల్లి రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ఎంపీ,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఐజేయూ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు,కవులు హాజరుకానున్నారు.

# గ్రామాల్లో లోపించిన పారిశుద్ధ్యం..?



వెంకటాపురం నూగూరు జులై 21 సూర్య మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా మూడు రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో వాతావరణంలో మార్పులు సంభవించి, మండలంలోని పలు గ్రామాలలో పారిశుధ్యం పేరుకుపోవడంతో సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయని విమర్శలు వెళువెత్తుతున్నాయి. డెంగీ, మలేరియా, జ్వరాలు విస్తరించడంతో ఆస్పత్రులన్నీ రోగులతో కిటకిటలాడుతున్నాయని సమాచారం. డెంగీ, మలేరియా జ్వరాలతో గ్రామీణ ప్రాంత ప్రజలు వణికిపోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దగ్గు, జలుబుతో పాటు ఇతర లక్షణాలు ఉండటంతో అనేక మంది ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారని, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని ప్రజలు తెలియజేస్తున్నారు.

#### సీజనల్ వ్యాధులు వచ్చేది ఇలా.

ఇటీవల మూడు రోజులుగా వర్షాలతో గ్రామాల్లో పారిశుధ్యం పడకేసి దోమలు స్త్వైర విహారం చేస్తున్నాయి. మరోపక్క పల్లెలు, గ్రామాలలో అంతర్గత రోడ్లు బురదమయం కావడం, వర్షపునీరు రోడ్డుపైకి వచ్చి దుర్వాసన వెదజల్లుతోందని ఆరోపణలు వస్తున్నాయి . దీనికి తోడు గుంతలమయమైన రోడ్లలో మురికి నీరు నిలిచి దోమలు విపరీతంగా పెరిగితున్నాయి . మరోపక్క చెత్తాచెదారం, దుర్గంధం ఉన్న ప్రదేశాల్లో ఎక్కువగా దోమలు పెరిగి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నాయి. వరుసగా కురుస్తున్న వర్షాలతో గ్రామాల్లో చెత్త పేరుకుపోవడం కూడా కారణంగా చెప్పవచ్చు. అంతేకాకుండా వాతావరణంలో జరుగుతున్న మార్పులతో ప్రజలు జ్వర పీడితులుగా మారుతున్నారు.

#### గ్రామాల్లో నామమాత్రంగా వైద్య శిబిరాలు?

మండలంలో విస్తారంగా వర్షాలు కురవడం, వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు సీజనల్ వ్యాధుల భారీన పడుతున్నారు. వర్షాకాలం ఆరంభంలోనే గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాల్సిన వైద్యాధికారులు నేటికి నామ్కే వాస్తుగా పల్లెల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు . ఇప్పటికే మండలంలో మలేరియా, డెంగీ కేసులు నమోదయ్యాయని సమాచారం. ఇప్పటికైనా గ్రామాల్లో పూర్తిస్థాయిలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుకుంటున్నారు. దీనికి తోడు గ్రామపంచాయతీ పాలకమండలి లేకపోవడంతో ప్రత్యేక అధికారులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి వ్యాధుల నియంత్రణకు కృషి చేయాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

#### గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు అందుబాటులో ఉండాలి

మండలంలోని పలు గ్రామాల్లో దోమల వ్యాప్తితో విష జ్వరాలైన డెంగీ, టైఫాయిడ్, మలేరియా వ్యాధులు ప్రబలుతున్నాయని,రెక్కాడితే కానీ డొక్కాడని పేద ప్రజలు ఖరీదైన వైద్యం చేయించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని సమాచారం. డెంగీ, టైఫాయిడ్, మలేరియా లాంటి విష జ్వరాలను వ్యాప్తి చెందకుండా మండలవ్యాప్తంగా ఆయా గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో, పారిశుద్ధ్యం పైన ప్రత్యేక దృష్టి సారించి ప్రజలు విష జ్వరాల బారిన పడకుండా అవగాహనా కల్పిస్తూ అందుబాటులో ఉండాలని పలువురు కోరుకుంటున్నారు.

# వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

## ఏటూరునాగారం సాయిబాబా దేవాలయంలో

## అభిషేకాలు,పూజలు,మధ్యాహ్న హారతి,మహా అన్నదానం


ఏటూరునాగారం, జులై 21,( మేజర్ న్యూస్ సూర్య ): మండలం కేంద్రంలోని శ్రీ,షిర్డీసాయి దేవాలయం లో, ఆదివారం గురుపూర్ణిమ సందర్భంగా,ఆలయ అర్చకులు ఎల్లాప్రగడ బాను ప్రకాష్ శర్మ,కమిటీ ఆధ్వర్యంలో, భక్తుల సహకారంతో,ఉదయం నుండి సాయి నాధునికి, అభిషేకాలు, అర్చనలు,పలువురు దేవతా మూర్తులకు పూజలు నిర్వహించారు.మధ్యాహ్న హారతి, అనంతరం దూప, దీప నైవేద్యాలు



సమర్పించారు. వర్షాలను సైతం, లెక్క చేయకుండా గ్రామస్తులు, భక్తులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయాన్ని ,మామిడి ఆకుల తోరణాలతో,పూలతో సుందరీ కరంగా అలంకరించారు. విచ్చేసిన భక్తులకు



అర్చకులు బాను ప్రకాష్ శర్మ, తీర్థ ప్రసాదాలు అందజేశారు.అలాగే ఈరోజు ప్రత్యేకంగా, గురువులను స్మరించుకోవడం ఆనవాయితీ,రామాలయం అర్చకు లు నాగేశ్వరరావు శర్మను ఈ సందర్భంగా సన్మానించి, కొనియాడారు. పలువురికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.అంతేకాకుండా స్థానిక వివేకా నంద పాఠశాలలో ,చదువుకున్న విద్యార్థులు, కూడా వారి గురువు అయినందున చైర్మన్ ప్రభాకర్ ను కూడా సన్మానించారు.అనంతరం మహా



అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమనికి భక్తులు, మహిళలు 1500 మందికి పైగా పాల్గొని విజయ వంతం చేసినారు. రాత్రి వేళ పురవీ . దుల్లో బాబా పల్లకి సేవా కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ ప్రభాకర్, ఉపాధ్యక్షుడు కుమార స్వామి, ప్రధాన కార్యదర్శి బచ్చు. సతీశ్,కోశాధికారి వెంకట్రావు,సహాయ కార్యదర్శి గంజి.రమేష్,భజన మండలి కన్వీనర్ లు,మైనర్ బాబు,దయాకర్, లక్ష్మణ్,ఆలయ పర్యవేక్షకులు నర్సింహా చారి,సభ్యులు సతీశ్,తిరుపతి, ప్రశాంత్, భరత్, పెద్దలు బచ్చు సత్యనారా యణ, బాలయ్య,మాధవ్, స్వామి,మహిళా మండలి సభ్యులు, లలిత, సమ్మక్క,ఆయా పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్పొరేషన్‌కి చైర్మన్‌ను నియమించాలి


### 500 కోట్లు కేటాయించాలి

### ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

### మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్



నర్సంపేట / దుగ్గొండి : జూలై 22 మేజర్ న్యూస్ (సూర్య): దక్షిణ భారత తొలి తెలంగాణ బహుజన వీరుడు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహాన్ని హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ పై వెంటనే ఏర్పాటు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుగ్గొండి మండలం చలపర్తి గ్రామంలో పోగాకు సదయ్య గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలైనాయి. విషయం తెలిసిన మోకు దెబ్బ రమేష్ గౌడ్ ఆదివారం పోగాకు సదయ్య గౌడ్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ లష్కర్ గూడ గ్రామంలో జరిగిన బహిరంగ సభ లో 1000 మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేయడం హర్ష నీయమైనా, రాష్ట్రం లోని గీత కార్మికులందరికి ఉచితంగా అందించాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా 7 కోట్ల 90 లక్షలు నిధులు వెంటనే విడుదల చేయాలని అయన పేర్కొన్నారు.గాయపడిన సదయ్య గౌడ్ వివరాలను వెంటనే బీసీ కార్పొరేషన్ కు, అబ్కారీ శాఖ కు పంపించడం జరుగుతుందన్నారు. కల్లు గీత కార్పొరేషన్ కు చైర్మన్, కమిటీ తో పాటు 500 కోట్ల బడ్జెట్ కేటాయించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ ఓసిడిఎంఎస్ చైర్మన్ బీరం సంజీవరెడ్డి, మోకుదెబ్బ మండల ఉపాధ్యక్షులు గోడిశాల అశోక్ గౌడ్, చలపర్తి గౌడ సంగం అధ్యక్షులు అనగాని తిరుపతి గౌడ్, ఉపాధ్యక్షులు కొల శ్రీనివాస్ గౌడ్, సభ్యులు దూలం తిరుమల్ గౌడ్, లగ్గొండి సుభాష్ గౌడ్, దుపటి ఆనంద్ గౌడ్, కట్ల సుధాకర్ గౌడ్, రంగు నవీన్ గౌడ్, ఇలాసారపు సతీష్ గౌడ్, కోల సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్

### డాక్టర్ సత్య శారద

వరంగల్ టౌన్, జూలై 20 , మేజర్ న్యూస్: అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఆదివారం అదనపు జిల్లా కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి వరంగల్ నగరంలోని ఫాదర్ కొలంబో, ఎన్ ఎన్ నగర్, బొంది వాగు, సంతోష్ మాత గుడి బ్యాంక్ , పోతన నగర్, దేశాయిపేట, చిన్న బండపల్లి చెరువు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ నిత్యం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సతీష్ బాబు



నెల్లికుదురు జూలై21 మేజర్ న్యూస్(సూర్య): పోలీసు శాఖలో ఇటీవల చేపట్టిన ఎస్సై ల బది లీలలో భాగంగా నెల్లికుదురు ఎస్సైగా క్రాంతి కిరణ్ కోనసాగు తుండగాబదిలీలలో ఆదివారం నూతన ఎస్సైగాసిహెచ్ సతీష్ బాబుబాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు చేపట్టినఅనంతరం ఎస్సై మా ట్లాడుతూఎస్సై బాధ్యత నిర్వాహణలో ఎటువంటి భేదాలు చూపనని, న్యాయం ఎవరు పక్షాన ఉంటే వారి వైపే నిలుస్తానని అన్నారు.పోలీసు సిబ్బంది ఎస్సై కి ప్రత్యేకశుభాకాంక్షలు తెలిపారు.

## వర్షాలతో చెరువులు నిండుకుండలా తలపిస్తున్నాయి

### చిట్యాల మాజీ ఎంపిటిసి మహమ్మద్ రహీం



పెద్ద వంగర జూలై 21 మేజర్ న్యూస్ : గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు బయటికి వెళ్లకుండా ఇళ్లలోనే ఉండాలన్నారు. వాగులు, వంకలు, కరెంటు స్తంభాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తపడాలని సూచించారు. కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని . వాతావరణ శాఖ వారు ఇంకా రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పడంతో అదేవిధంగా వర్షాల కారణంగా నీరు నిల్వ ఉండడంతో అధికంగా దోమలు, ఈగలు వచ్చే ప్రమాదం ఉందని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఒకటి రెండు రోజులకు మించి జ్వరం వచ్చినట్లయితే ఆస్పత్రికి వెళ్లి వైద్యులచే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామాలలో ఎక్కడ నీటి నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు .

# శాకంబరి అలంకరణములో దర్శనమిచ్చిన శ్రీ భద్రకాళి అమ్మవారు

**5000 కిలోల కూరగాయలు, పండ్లతో**

**శాకంబరిగా అమ్మవారి అలంకరణ**

**అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, భూపాలపల్లి**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ దంపతులు**

**ముగిసిన శాకంబరి నవరాత్రుల మహోత్సవ వేడుకలు**



హనుమకొండ, జూలై 20, మేజర్ న్యూస్: శ్రీ భద్రకాళి దేవస్థానం లో ఆదివారం భద్రకాళి అమ్మవారు శాకంబరి అలంకారణము లో భక్తులకు దర్శనమిచ్చారు. 5000 కిలోల కూరగాయలు, పండ్లు సేకరించి దండలుగా చేసి అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు అమ్మవారికి శాకములు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 3 గంటలకు ప్రారంభమైన అమ్మవారి శాకంబరీ అలంకరణ ఉదయం 9:30 గంటల వరకు కొనసాగింది. 10 గంటలకు పూజానంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. భద్రకాళి దేవస్థానంలో గత 16 రోజులుగా జరుగుతున్న రాకాంత దీక్ష పూర్వక శాకంబరి నవరాత్రులు ఆదివారంతో ముగిశాయి. ఆదివారం





పౌర్ణమిని పురస్కరించుకొని ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఉదయం 10 గంటలకు అమ్మవారి దర్శనానికి దేవస్థానం వారు భక్తులను అనుమతించగానే కట్టలు తెంచుకున్న ఆనందంతో గుడి లోపలికి వచ్చి శాకాంబరి అలంకారములో ఉన్న అమ్మవారిని దర్శించుకుని పులకించిపోయారు. దేవస్థానం ప్రాంగణమంతా భద్రకాళీ శరణం మమ.... శాకంబరీ శరణం మమ అనే నామ స్మరణతో మారు మ్రోగింది. ఆలయ ఈవో శేషు భారతి పోలీస్, ప్రభుత్వ శాఖల సమన్వయంతో చేసిన ఏర్పాట్లు భక్తుల ప్రశంసలకు పాత్రమయ్యాయి. వేలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.







## బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను

# విజయవంతం చేయండి

**కన్స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ తెలంగాణ స్టేట్**

**సంఘటన కార్యదర్శి అడగాని జనార్ధన్**



పరకాల , జూలై 20, మేజర్ న్యూస్: ఈనెల 23న బిఎంఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయ వంతం చేయాలని కన్స్ట్రక్షన్ మజ్దూర్ సంఘ్ తెలంగాణ స్టేట్ సంఘటన కార్యదర్శి అడగాని జనార్ధన్ రావు పిలుపునిచ్చారు. దేశం కోసం పనిచేస్తామని తగిన వేతనం సాధిస్తామని నినాదం బిఎంఎస్ సొంతమన్నారు. కార్మికులలో దేశం పట్ల అంకితభావం ఉన్నప్పుడు వారిలో దేశభక్తి నిర్మాణం అవుతుందని పేర్కొన్నారు దేశం నిలిస్తే కార్మికులు నిలుస్తారని దేశం పతనమైతే కార్మికుల నిలవలేరని చెప్పారు కార్మికులలో దేశభక్తిని నింపి వారిలో జాతీయతా భావాన్ని పెంపొందించి తద్వారా దేశానికి అంకితం చేయాలన్నారు. 1955 జూలై 23న మధ్యప్రదేశ్ లో భూపాల్ నగరంలో ఆవిర్భవించిన భారతీయ మజ్దూర్ సంఘ్ జూలై 23 నాటికి 60 సంవత్సరాలు పూర్తి చేసుకుని 70వ సంవత్సరంలోనికి అడిగిడుతున్నదని అడగాని జనార్దన్ రావు తెలిపారు.

# పోలీస్ స్టేషన్ పైనే పోలీసుల విందులు...?

చెన్నారావుపేట జూలై 21 (సూర్య మేజర్ న్యూస్): పోలీస్ స్టేషన్ పై చెన్నారావుపేట పోలీసులు విందులు చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా శనివారం చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో పోలీస్ స్టేషన్ పైన ఖాళీ చేసిన మద్యం సీసాలు, మద్యం బాటిల్ల బాక్సులు దర్శనమిచ్చాయి. దీంతో ఒక్కసారిగా పోలీస్ బాస్ ఖంగుతిన్నారు. అసలు ఇది పోలీస్ స్టేషనా... లేక బార్ అండ్ రెస్టారెంటా... వైన్ షాప.... అంటూ అసలు పోలీసులు ఏం చేస్తున్నారు... పోలీస్ స్టేషన్ పై ఇంత తతంగం జరుగుతుంటే పర్యవేక్షణ ఉండదా.. అంటూ చెన్నారావుపేట ఎస్ఐ గూడ అరుణ్ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. వెంటనే వీటన్నింటిని తొలగించాలని అపరిశుభ్రంగా ఉన్న పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రం చేయించాలని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండిపడ్డారు. ఇదిలా ఉండగా ప్రతిరోజు పోలీసులు కొంతమంది విధులు ముగించాక మరి కొందరు నైట్ డ్యూటీలో ఉన్న వారు రాత్రి వేళలో పోలీస్ స్టేషన్ పైన ఉన్న బ్యారక్ లో మద్యం బాటిళ్లను తీసుకొని వచ్చి విందులు చేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతుంది. అనంతరం తాగి పడవేసిన మద్యం సీసాలను, బాక్సులను బ్యారక్ పైన పడవేస్తున్నట్లు తెలుస్తుంది. పైన పడవేసిన మద్యం సీసాలు, ఖాళీ బాక్సులు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా కు తనిఖీలో బయట పడడంతో నిజంగానే పోలీసులు





పోలీస్ స్టేషన్ పైన విందులు చేసుకుంటున్నట్లు తేటతెల్లమవుతుంది. ఈ సంఘటన పై వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝా ఆగ్రహంగా ఉన్నట్లు పోలీసు వర్గాల ద్వారా తెలుస్తుంది.

**సామాన్యుల పై పోలీసుల ప్రతాపం... అదే పోలీసుల పై చర్యలు ఉండవా...**

సామాన్యులు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తేనే పోలీసులు అక్కడికి వెళ్లి ట్యాబ్ లలో ఫోటోలు తీసుకొని వారిపై తమ ప్రతాపాన్ని చూపిస్తారు. అంతేకాక జరిమానాలు విధించి ఫైన్లు కట్టుకొని రమ్మని కోర్టుకు పంపిస్తారు. కాని మండల ప్రజలకు రక్షణగా ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు న్యాయం చేయాల్సిన రక్షణ బట నిలయం పైనే రక్షక బటులు మద్యం బాటిల్లతో విందులు చేసుకుంటే వారిపై చర్యలు ఉండవా.. అని పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అంతేకాక రక్షక బట నిలయం పైనే మద్యం సీసాలు, ఖాళీ బాక్సులు వెలుగులోకి రావడంతో పోలీసుల పనితీరు పై మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన పై జిల్లా పోలీస్ బాస్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి అందుకు బాధ్యులైన పోలీసుల పై కొరడా జలిపిస్తారా.. లేదా...అని మండల ప్రజలు చర్చించుకోవడం కనిపించింది.